# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

సోమవారం - 28 - అక్టోబర్ - 2024 : పేజీలు 8


# పరిగి చెరువును పరిశీలన



### రాష్ట్ర మంత్రి సవితమ్మ

**పరిగి అక్టోబర్ 27 మనంన్యూస్ :** పరిగి మండలం పరిగి చెరువును శనివారంమండలకూటమి నాయకుల తో కలసి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సవితమ్మ మాట్లాడుతూ

మిగతా 7లో

# నేడు గుంతకల్లులో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం



- ✦ రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి గుంతకల్లు ఆర్డీవో కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహణ
- ✦ గుంతకల్లు రెవెన్యూ డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- ✦ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, అక్టోబర్ 27 మనంబ్యూరో :** నేడు గుంతకల్లులో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గుంతకల్లు రెవెన్యూ డివిజన్ కు సంబంధించి గుంతకల్లు ఆర్డీవో కార్యాలయంలో నేడు ఉదయం 9 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగు తుందన్నారు. గుంతకల్లు రెవెన్యూ డివిజన్ ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్వితీయస్థాయిఅధికారులు పాల్గొంటారన్నారు..

# టపాసులు అక్రమంగా నిల్వ ఉంచితే చర్యలు



- ✦ చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు బాణసంచా విక్రేతలు పాటించాల్సిందే
- ✦ దీపావళి పర్వదినాన టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి
- ✦ పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలు బాణసంచా కాల్చాలి
- ✦ ఏ చిన్న ప్రమాదం జరిగినా వెంటనే డయల్ -100 లేదా సంబంధిత పోలీసులకు సమాచారమివ్వండి
- ✦ జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం అక్టోబర్ 27 మనం బ్యూరో :** జిల్లాలో చట్ట వ్యతిరేకంగా టపాసులు విక్రయించినా, నిల్వ ఉంచినా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. బాణ సంచా విక్రయ లైసెన్స్ కల్గిన దుకాణదారులు మాత్రమే టపాసులు విక్రయించాలని, మిగితా ఎవరు అమ్మినా చట్టపరమైన చర్యలు తీసుకుం టామన్నారు. దీపావళి పురస్కరించుకుని జిల్లాలోటపాసులఅక్రమ విక్రయాలు జరుగ కుండాఉండేందుకు,లైసెన్స్‌కల్గిన దుకాణదా రులు పాటించాల్సిన నియమ నిబంధనలు, ప్రజలు, పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై ఆయన ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఆయన మాటల్లోనే శాశ్వత తాత్కాలిక లైసెన్సు కల్గిన దుకాణాల్లో మాత్రమే బాణసంచా అమ్మాలి. తాత్కాలిక లైసెన్సుదారులు ప్రభుత్వ యంత్రాంగం సూచించిన బహిరంగ ప్రదేశాల లో నిర్ణీత కొలతల మేరకు

మిగతా 7లో



# తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు తగిన గుర్తింపు

### సభ్యత్వ నమోదును ప్రారభించిన మంత్రి సవితమ్మ

దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీల్లో లేని విధంగా టిడిపి లో క్రియాశీలక కార్యకర్తలను గుర్తింపు ఎల్లప్పుడూ వుంటుందని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. పెనుకొండ టిడిపి కార్యాలయంలో పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమంను మంత్రి సవితమ్మ ప్రారంభించారు.



**పెనుకొండ అక్టోబర్ 27 మనంన్యూస్ :** ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గం టిడిపికి కంచుకోట అని, ప్రతీ ఒక్కరూ టిడిపి సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. నా గెలుపు ఫలితాల వెనక కార్యకర్తల కష్టం వుందన్నారు. సుశిక్షితులైన కార్యకర్తలే తనకు ఆస్తి పాస్తులని, టిడిపి సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించాలని కోరారు. సభ్యత్వం రికార్డు స్థాయిలో వుండాలని ఆకాంక్షించారు. నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి 100 రూపాయలతో రెండు సంవత్సరాల సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5 లక్షలు రూపాయలు, కుటుంబ సభ్యుల అవసరాల కోసం ప్రమాద బీమా వస్తుందని మంత్రి తెలిపారు.నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలకు అభిమానులకు సానుభూతిపరు లకు పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. టిడిపి సభ్యుల సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందని, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఘనంగా నేమకల్లులో వాల్మీకి విగ్రహ ప్రతిష్ట

**బొమ్మనహాల్ అక్టోబర్ 27 మనంన్యూస్ :** మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ గ్రామ వాల్మీకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామ వాల్మీకి కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి దర్శించుకున్నారు. అనంతరం వాల్మీకులతో కలిసి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వాల్మీకి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పుట్టపర్తి ప్రజలకు మారెమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి

– పలు వివాహాలకు హాజరైన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి అక్టోబర్ 27 మనంన్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలపై గంట్ల మారెమ్మ సత్య దేవత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం పుట్టపర్తి – గోరంట్ల రహదారి బత్తలపల్లి సమీపంలో ఉన్న



గంట్ల మారెమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుముల పల్లి హై స్కూల్ మాజీ కౌన్సిలర్ పోతన్న కుటుంబీకులకు సంబందించిన వారి వివాహ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే బ్రాహ్మణ పల్లి లో గంధమనేని, మల్లెల వారి పిలుపు మేరకు వెంకటేష్ వెడ్స్ నందిని వివాహానికి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డినూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి చిరు కానుకను ఎమ్మెల్యే బహుకరించారు. అదే విధంగా గోరంట్లలోపట్టణంలో పుట్టపర్తి మండలం గువ్వలగుట్లపల్లికి చెందిన కాంట్రాక్టర్ వెంకటాద్రి కుటుంబ సభ్యులు చెందిన నూతన వధూవరులు శ్రీనాథ్ వెడ్స్ గంగాదేవి వివాహనికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు నిండు నూరేళ్లు నూతన దంపతులు ఎంతో సంతోషంగా



ఆరోగ్యంగా కలసి మెలసి వారు జీవితం గడపాలని ఎమ్మెల్యేఆకాంక్షించారు. ఈవివాహ వేడుకల కార్యక్రమలలోఎమ్మెల్యే వెంట స్థానిక టిడిపి నాయకులు బోయ రామాంజనేయులు మనోహర్ ఉమాపతి బొమ్మయ్య విజయ్ కుమార్ వెంకటాద్రి టీడీపీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక సేవకుల...అకాల మరణం బాధాకరం

నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం అక్టోబర్ 27 (కలెక్టరేట్)మనంన్యూస్ :** ఆధ్యాత్మిక సేవకుల అకాల మరణం బాధాకరమని నగర మేయర్ మహమ్మద్ వసీం సంతాపం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇస్కాన్ సేవకుల పార్థివ దేహాలకు మేయర్ మహమ్మద్ వసీం ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ఓదార్చారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఎంతో ఉన్నత భవిష్యత్ ఉండి నిత్యం దైవ నామ స్మరణతో గడిపే యువకులు రోడ్ ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. మేయర్ వెంట కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్,కమల్ భూషణ్, వైసీపీ నాయకులు నాగార్జున రెడ్డి,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# నూతన వదువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



**మడకశిర, అక్టోబర్ 27,మనంన్యూస్:** హిందూపురం పట్టణంలోని డీసీ ఆంజనేయులు ఫంక్షన్ హాల్‌లో శనివారం రాత్రి జరిగిన మడకశిర మాజీ ఎంపీపీ, వైసిపి మహిళానాయకురాలు శ్రీమతి షాలిని సుధాకర్ రెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ కు మడకశిర మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి దంపతులు శ్రీమతిసరాయు సత్యవాణిలు హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించారు. ఇరు కుటుంబ సభ్యులకు వారు శుభాకాంక్షలు తెలియ జేశారు. తమ ఆహ్వానం మన్నించి పెళ్లి వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే దంపతులకు శాలువాకప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మడకశిరనగరపంచాయతీచైర్మన్శ్రీమతిలక్ష్మీనరసమ్మ తనయుడు జయరాజ్, మెళవాయి సర్పంచ్ రంగనాథ్, మడకశిర జేసీస్ కన్వీనర్ నాగేంద్ర ఎస్సీ సెల్ నాయకులు మంజునాథ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఈరన్నకు ఘన సన్మానం

– వాల్మీకి సంఘం సేవాసమితి అధ్యక్షులు మోహన్ కుమార్



**మడకశిర, అక్టోబర్ 27,మనంన్యూస్:** మడకశిర పట్టణంలో ఆదివారం వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లోపాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న మహర్షి విగ్రహంనకు పూలమాలవేసిపూజలుచేసారు. అనంతరంవాల్మీకిసంఘం అధ్యక్షులు చింత పండు మోహన్ కుమార్ ఈరన్నకు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రకాష్, టిడిపి రైతు అధ్యక్షుడురాజ్‌గోపాల్,వాల్మీకి సంఘం నాయకుడు కుళ్లాయప్ప, పాల్గొన్నారు.

# ఇస్కాన్ మృతులకు నివాళులు

– మృతుల అంత్యక్రియల ప్రభుత్వమే భరిస్తుంది

– అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం, అక్టోబర్ 27 (కలెక్టరేట్) మనంన్యూస్ :** ఇస్కాన్ దేవాలయ ఆధ్యాత్మిక సేవలో ఉన్న యువకులు చనిపోవడం చాలా బాధాకరమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇస్కాన్‌వద్ద పార్థవదేహాలను సందర్శించి ఎమ్మెల్యే నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులనుఓదార్చారు. రోడ్డుప్రమాదంలోమృతిచెందినవారి కుటుంబాల ఆర్తనాదాలు విని చెలించి ఉద్వేగానికి లోనయ్యారు. మృతుల కుటుంబ సభ్యులరోదనతీరుచూసికన్నీరుపెట్టుకున్నారు. ఆధ్యాత్మికసేవలోఉన్న యువకులు ఇలా చనిపోవడం సందర్శకుల హృదయాలు బరువెక్కాయి. మృతుల ఆత్మలకుశాంతికలగాలనిశ్రీకృష్ణునిప్రార్థించారు. అంత్యక్రియలకు అయ్యే అన్ని ఖర్చులుప్రభుత్వపరుస్తుందని తెలియజేశారు. ఆ కుటుంబాలకు తాను వ్యక్తిగ తంగాలక్షరూపాయలుఅందించనున్నట్లు ఈ సందర్భంగాతెలిపారు. భవిష్యత్తులో ఆ కుటుంబాలకు ఆదుకోనేలా ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తాను అన్నారు

# వివాహ మహోత్సవ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్



**శెట్టూరు అక్టోబర్ 27 మనంన్యూస్ :** మండల పరిధిలోని ఎర్రబోరేపల్లి గ్రామంనందుఆదివారంమాజీడీలర్‌గొల్లఈరన్న కుమారుని వివాహ మహోత్సవంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది .అనంతరం అదే గ్రామానికి చెందినవడ్డే ఈరన్న ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కుటుంబాన్నిపరామర్శించిఆకుటుంభాన్నిధైర్యపరచిమీకు అండగా నేనుంటానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపీపీ చితప్ప బీసీ సెల్ నాయకులునగేష్‌తెలుగుదేశం పార్టీనాయకులు జయరాం బొజ్జప్ప గురుమూర్తి భూస్వామి హనుమన్న వీరాంజి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కుటుంబానికి మేలు

గుడిబండలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం – రాష్ట్ర రైతు అధికారప్రతినిధి కెఎన్ పల్లి సురేష్

**గుడిబండ, అక్టోబర్ 27.మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో ఆ కుటుంబ అన్ని విధాలుగా లబ్దిపొందవచ్చని టిడిపి రాష్ట్ర రైతు అధికారప్రతినిధి కెఎన్ పల్లి సురేష్ తెలిపారు. మండల కేంద్రమైన గుడిబండలో టిడిపి సీనియర్ నాయకుడు శివకుమార్(శివన్న) నివాసం ఆవరణంలో మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, లీగల్ సెల్ నాయకుడుదుర్గేష్ తదితరులు కలసి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మండలంలో పార్టీ సభ్యత్వ నమోదును భారీ



ఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్తకు ఐదు లక్షల బీమా వర్తింపజేయడం జరుగుతుందన్నారు. సహజ మరణం పొందితే అలాంటి వారికి తక్షణమే పదివేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కార్యకర్తకు న్యాయం చేయాలని ఒక దృఢ సంకల్పంతో సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు అమలులో భాగంగా ప్రతి ఒక్కరు సభ్యత నమోదు చేసుకుంటే భీమాతో పాటు మరిన్ని ఉపయోగలు ఉంటాయన్నారు. కావున మనమందరం కలసికట్టుగా సమన్వయంతో సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలన్నారు. తద్వారా మనకు చేకూరే పలాలను సద్వినియోగం చేసుకోవాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, పార్టీ ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన సత్రంకు బియ్యం పాకెట్లు అందజేసిన దాతలు

**లేపాక్షి అక్టోబర్ 27 మనంన్యూస్ :** ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ దుర్గపాపనేశ్వర ఆలయం సమీపంలో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన ఉచిత అన్నదాన సత్రంనకు కర్ణాటక రాష్ట్రం చిక్కబలపూర్‌నకుచెందినకెయల్ నారా యనప్ప కుటుంబ సభ్యులు 35 బియ్యం పాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగాఅన్నదాన సత్రం నిర్వహూకులు దాతలను సన్మానించారు.



# నో కాంప్రమైజ్..

- ప్రిన్సిపల్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు ఎమ్మెల్యే సన్నద్ధం
- గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ
- చిన్న పిల్లల విషయంలో ఇలాగేనా..! అంటూ మందలింపు
- హాస్టల్ వంటగదిలో బహిర్గతమైన చెడిపోయిన కూరగాయలు
- కాలం చెల్లిన మందులతో అడ్డంగా దొరికిపోయిన సిబ్బంది




ప్రిన్సిపల్



**బుక్కరాయసముద్రం, అక్టోబర్ 27 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా కొరపాడు గ్రామం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాలలో విద్యార్థుల విషయంలో చోటు చేసుకుంటున్న కొన్ని విషయాలను **'మనం'** పరిశీలన చేసి ఉన్నతంగా ఉన్నతాధికారులు, పాలకులకు తెలియజేసేలా **'పంతులమ్మ పాడు పనులు'** అంటూ.. డిసెంబర్ 7, 2023న అప్పట్లోనే ప్రిన్సిపల్ విద్యార్థినులతో అన్ని పనులు చేయించుకుంటుందంటూ, ఒక కథనాన్ని ప్రముఖంగా ప్రచురించాం. అనంతరం ఈ కథనంపై కూడా పలు కుల సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు స్పందించడం కూడా జరిగింది. గురుకుల పాఠశాల విద్యార్థినుల విషయంలో ప్రిన్సిపల్ వైఖరి మారాలని, లేకపోతే ప్రత్యక్ష ఆందోళన కూడా చేస్తామని హెచ్చరించారు. అయినా ఎంత మంది ఎన్ని హెచ్చరికలు జారీ చేసినా.. ఆ పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది తీరులో ఎలాంటి మార్పు రాకపోవడంతో పలు ఫిర్యాదులు నేరుగా ఎమ్మెల్యే బండారు శ్రావణి దృష్టికి వెళ్లాయి. **ప్రజా ఫిర్యాదుల ఆధారంగా ఎమ్మెల్యే పరిశీలనలో పలు విషయాలు ఇలా..** ఎమ్మెల్యే నేరుగా తనదైన శైలిలో గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఆమె తనిఖీల్లోనూ ఎన్నో విషయాలు వెలుగులోకి వచ్చాయి. వంటగదిలో కుళ్ళిన కూరగాయలు, ఆకుకూరలు బహిర్గతం కావడం, అల్పాహారమైన ఉప్మాపై కూడా ఎమ్మెల్యేకు విద్యార్థినులు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. విద్యార్థులకు అందించే భోజనంలో తక్కువ పరిమాణంలో గుడ్లు వాడటం, గుడ్ల పరిమాణం ప్రమాణం కంటే చాలా తక్కువగా ఉండడం. పొందపరచిన బిల్లులలో చాలా వరకు దొంగ బిల్లులు ఉండడం.. విద్యార్థులకు అందించే మందుల విషయంలో కూడా కాలం చెల్లినవి అక్కడ కనిపించడం, సానిటరీ న్యాప్‌కిన్‌లు గడువు ముగిసినవి కొనబడ్డాయి. వాష్రూమ్స్ అశుభ్రంగా ఉండటం, మొత్తానికి ఎస్ఎంసీ ఫండ్స్ దుర్వినియోగం కావడంపై ఒక్కసారిగా ఎమ్మెల్యే తీవ్ర అగ్రహానికి గురైనట్లు తెలిసింది. ఇసుమంతైన మారుతారని మందలిస్తున్నా.. మీలో మార్పు రావడం లేదని, ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మీపై చర్యలు తీసుకునేలా చూస్తామంటూ ఘాటుగానే హెచ్చరించినట్లు తెలిసింది. ఇంకా ఆ గురుకుల పాఠశాల విద్యార్థినుల విషయంలో చోటు చేసుకుంటున్న మరిన్ని విషయాలను 'మనం' మరో కథనంలో పాఠకుల ముందుకు తెలియజేస్తాం.

**శింగనమల శివంగి మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. కొరపాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినుల విషయంలో ఘాటుగానే.. అక్కడి ప్రిన్సిపల్‌ను సిబ్బందిని మందలించింది. ఎక్కడెక్కడి నుండో విద్యార్థినులు ఎంతో నమ్మకంతో విద్యను అభ్యసించేందుకు ఇక్కడికి వస్తుంటారని, అలాంటి వారి పట్ల నిర్లక్ష్యం, తాస్కారం, చిన్నచూపు లాంటి ధోరణి మొదట వీడాలని ఎంత మందలించినా.. మీ పద్ధతిలో మార్పు రాకపోతే మాత్రం ఇక్కడి విషయాలన్నీ జిల్లా కలెక్టర్‌కు వివరిస్తానని, గురుకుల పాఠశాల విద్యార్థినుల విషయంలో ఎలాంటి కాంప్రమైజ్‌కు తలొగ్గనని.. చిన్నపిల్లల విషయంలో ఏ చిన్న పొరపాటు జరిగిన అది గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బాధ్యత వహించాలని హెచ్చరించారు.**

## నూతన డీఈఓకు ఏపీటీఎఫ్ శుభాకాంక్షలు



**అనంతపురం, అక్టోబర్ 27 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ 1938 అనంతపురం జిల్లా శాఖ పక్షాన అనంతపురం జిల్లాకు నూతనంగా జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎం.ప్రసాద్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. జిల్లా విద్యాశాఖను అభివృద్ధి పరంగా రాష్ట్రంలో అగ్రగామిగా నిలపడానికి ఏపీటీఎఫ్ పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు వర ప్రసాద్, జిల్లా పూర్వ అధ్యక్షులు రవీంద్ర, రామానాయక్, సీనియర్ నాయకులు గంధం శ్రీనివాసులు, ఐపీయ కమిటీ సభ్యులు సత్యప్రసాద్, జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ అశోక్ నాయక్, జిల్లా నాయకులు నాగార్జున రెడ్డి, హుస్సేన్‌ఖాన్, నారాయణ పాల్గొన్నారు.

### స్వామిదాసు ఆధ్వర్యంలో..

## టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**అనంతపురం, అక్టోబర్ 27, మనంన్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు ఆధ్వర్యంలో ఆదివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని సోమనాథ్ నగర్‌లోని ఏజీ చర్చిలో 100 మంది క్రైస్తవులకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేయించారు. ఈ సందర్భంగా టీడీపీ క్రిస్టియన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని, గతంలో వంద రూపాయలు చెల్లిస్తే రూ.2లక్షల వరకు బీమా ఉండేదని.. ఇప్పుడు రూ.5లక్షల రూపాయలు వరకు పెంచారన్నారు. అంతేకాకుండా కుటుంబ పెద్ద నిస్సాహాయ స్థితిలో ఉన్నప్పుడు వారి పిల్లలు, చదువులు అలాగే ఉద్యోగాల కల్పన కూడా తెలుగుదేశం పార్టీ బాధ్యత తీసుకుంటుందన్నారు. అర్బన్ నియోజకవర్గంలో లక్ష మందితో సభ్యత్వ నమోదు చేయాలన్న ఎమ్మెల్యే సంకల్పాన్ని నెరవేరుస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## నూతన డీఈఓకు ఘన స్వాగతం పలికిన ఫోర్టో



**అనంతపురం, అక్టోబర్ 27 మనంన్యూస్ :** నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రసాదరావుకు ఫోర్టో ఘన స్వాగతం పలికింది. శుభాకాంక్షలు తెలిపుతూ ఘనంగా సత్కరించింది. పారదర్శకంగా పనితీరు కొనసాగించాలని కోరింది. విద్యాశాఖ పనితీరును మెరుగుపరిచి ఉపాధ్యాయుల, మేధావుల, సమాజం మన్నలను పొందాలని ఆకాంక్షను వ్యక్తం చేసింది. కార్యక్రమంలో ఫోర్టో రాష్ట్ర చైర్మన్ కరణం హరికృష్ణ, రాష్ట్ర గౌరవ సలహాదారులు గాండ్లపర్తి శివానందరెడ్డి, జిల్లా ఫోర్టో చైర్మన్ లక్ష్మీనారాయణ, సెక్రటరీ జనరల్ వెంకటనారాయణ రెడ్డి, ఎన్డీయే రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేంద్ర, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పీవీ శ్రీనివాసులు, గోపాల్, రామన్న, ఎస్ఎల్‌టీఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆదిశేషయ్య, వేణుగోపాల్, గోనుగుంట్ల శ్రీనివాసులు, ఎస్ఏపీఈఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేశవ మూర్తి, శ్రీనివాసులు, సీనియర్ నాయకులు ప్రభాకర్, నరసింహారెడ్డి, జీయూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్ర నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం.. ఆర్ఎస్ఎస్ పిలుపు

**అనంతపురం, అక్టోబర్ 27 మనంన్యూస్ :** భారతదేశంలో హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం అని రాష్ట్రీయ సేవ సంఘ్ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఆర్ఎస్ఎస్ వందో వార్షికోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ కమలానగర్, సప్తగిరి సర్కిల్, క్లాక్ టవర్, ఆర్ట్స్ కళాశాల మీదుగా జూనియర్ కళాశాలకు చేరుకుంది. ర్యాలీలో ఏకరూప దుస్తులతో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పథ సంచలన్ (రూట్ మార్చ్) నిర్వహించారు. ఏక్ దో.. అంటూ వారు నిర్వహించిన మార్చి పాస్ట్ ప్రజలను బాగా ఆకట్టుకుంది. ఈ మార్చ్‌లో శింగనమల నియోజకవర్గ బీజేపీ సభ్యత్వ నమోదు ఇన్‌ఛార్జ్ వెన్నపూస గంగా రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. హిందూ సంప్రదాయాన్ని ప్రతిఒక్కరూ పాటించాలని కులాలతో సంబంధం లేకుండా హిందూ సంప్రదాయాన్ని మనందరం ముందుకు తీసుకెళ్లారన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకత సంతరించుకున్న హిందూ సంప్రదాయాన్ని విదేశాల వారు ఎంతో ఇష్టపడుతున్నారన్నారు. హిందూ సంప్రదాయాలను అలవరుస్తూ ప్రజలందరికీ అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న రాష్ట్రీయ సేవసంఘ్ వందో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజలను చైతన్య వంతులను చేస్తూ ఆర్ఎస్ఎస్‌ను విస్తృత పరుస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




రూట్ మార్చ్ చేస్తున్న ఆర్ఎస్ఎస్ సంఘ్ కార్యకర్తలు

# మృతుడు పట్టణ అధ్యక్షులు మనోహర్ కుటుంబ సభ్యులకు పరామర్శ

– ఎంపి వాల్మీకి అంబికా లక్ష్మీ నారాయణ



**మడకశిర, అక్టోబర్ 27,మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ మడకశిర పట్టణ అధ్యక్షులు వాల్మీకి మనోహర్ కుటుంబ సభ్యులను అనంతపురము ఎంపి వాల్మీకి అంబికా లక్ష్మీనారాయణ మడకశిర చేరుకుని మృతుని నివాసం వెళ్లి మనోహర్‌చిత్రపటానికిపూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకుశాంతి ప్రసాదించాలని దేవుడిని ప్రార్థించారు.మృతుని భార్య, పిల్లలను పరామర్శించితమప్రగాఢసానుభూతితెలియజేసి ఓదార్చారు. అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని మనో ధైర్యం నింపారు. మను కుటుం బానికి టిడిపి తో పాటువాల్మీకిసేవాసమితిఅన్నివిధాలుగాఅండగా నిలు స్తుందని ఎంపి అంబికా భరోసానిచ్చారు.కార్యక్రమంలోమడకశిరవాల్మీకిసంఘంసేవాసమితి అధ్యక్షులు చింతపండు మోహన్ కుమార్,నాయకులు, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

# శ్రీ వాల్మీకి మహర్షి జయంతోత్సవంలో ఎమ్మెల్యే సతీమణి మాజీ ఎమ్మెల్యేలు

– దీపాలు మోసి హరతులతో ఎంఎస్ ఉమాదేవి



**మడకశిర, అక్టోబర్ 27,మనంన్యూస్:** మడకశిర పట్టణంలో వాల్మీకి సేవా సమితి అద్వర్యంలో ఆదివారం నిర్వహించిన శ్రీ వాల్మీకి మహర్షి జయం తోత్సవ వేడుకలలకు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సతీమణి శ్రీమతి ఉమాదేవి రాజు, మాజీ ఎమ్మెల్యేలు వైటి ప్రభాకర్ రెడ్డి, కె. సుధాకర్, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,టిడిపిరాష్ట్రకార్యదర్శిశ్రీనివాస్‌మూర్తి,వైసిపిఇంచార్జీ ఈరలక్కప్పలు హాజరయ్యారు.వాల్మీకి విగ్రహంనకు వారు పూలమాలలువేసి ప్రత్యేక పూజలు జరిపించారు. ఎమ్మెల్యే సతీమణి ఎంఎస్ ఉమాదేవితో పాటు వాల్మీకి సంఘం సేవాసమితి అధ్యక్షులు చింత పాండు మోహన్ కుమార్ సతీమణిలు దీపాలు మోసి హరతులు పట్టి మహర్షికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయంతి వేడుకల్లో పాల్గొన్న అతిథులకు వాల్మీకి సోదరులు శాలువా కప్పి, పూలమాలలువేసిఘనంగాసన్మానించారు.రాజకీయ పార్టీలకు అతీతంగానాయ కులు, పార్టీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.



# విశేష అలంకరణలో దర్శనం హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి



**అమరాపురం, అక్టోబర్ 27,మనంన్యూస్:** అమరాపురం మండలం నోళంబ రాజులు పాలించిన, అతిపురాతనమైన, ప్రసిద్ధి శైవ క్షేత్రమైన హేమా వతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి వారు ఆదివారం విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.స్వామి వారికి ఉదయం వివిధ అభిషేకములు జరిపి ప్రత్యేక అలంకరణచేసి, నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి నిచ్చి,తీర్థ ప్రసాదం వినియోగించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు శివకుమార్, సిద్దలింగేశ్వర, కుమార్ స్వాములు తెలిపారు. ఈ ప్రాంత భక్తులేకాక ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ జలదుర్గాదేవి ఆలయ నూతన కమిటీ ఎంపిక



**హిందూపురం టౌన్ అక్టోబర్ 27 మనంన్యూస్ :** హిందూపురం పట్టణంలోని కంసల పేటలోవెలసిన శ్రీజలదుర్గాదేవి ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సాధుశెట్టి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆలయంలోసమావేశం ఏర్పాటు చేసినూతన కమిటీనిఎంపిక చేశారు.శ్రీజలదుర్గాదేవి ఆలయ నూతన కమిటీ ప్రెసిడెంట్‌గా టి. మునిరాజ్. వైస్ ప్రెసిడెంట్ బి.ఏ. సోమశేఖర్.సెక్రటరీ జి.సునీల్ కుమార్ జాయింట్ సెక్రెటరీ భాగ్యమ్మ.ట్రెజరర్ రమేష్ బాబు. కార్యవర్గ సభ్యులను ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు.వేదమంత్రాలతో శ్రీ జలదుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినూతన కమిటీ సభ్యులుప్రమాణ స్వీకారోత్సవం గావించారు. అనం తరం సాదు చెట్టి సంఘం సభ్యులు ఆలయ నూతన కమిటీ సభ్యులకుశుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగాసన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలోసాదుశెట్టి సంఘం సభ్యులుజేఈ వెంకటస్వామి. కుల్లాయప్ప. శ్రీధర్. వేణు. రమేష్.వెంకటేష్ తోపాటుసాదు శెట్టి సంఘం యువకులు పాల్గొన్నారు. **ఆలయఅభివృద్ధికికృషి చేస్తాం : నూతన కమిటీ సభ్యులు వెల్లడి** పట్టణంలోవెలిసిన శ్రీజలదుర్గ దేవి ఆలయానికిఎంతో ఘన చరిత్ర ఉందని ఈఆలయందినదిన అభివృద్ధి చెందుతూ భక్తుల పాలిట కొంగు బంగారంగా కొలువైందని నూతన ఆలయ కమిటీ ప్రెసిడెంట్ టి, మునిరాజు పేర్కొన్నారు. గత పాలకవర్గం ఆలయ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని ప్రస్తుతం సాధు శెట్టి సంఘం సభ్యులు.దాతలసహాయ సహకారాలతోఆలయాన్ని మరింత అభివృద్ధి పరుస్తామని తెలిపారు. సాదు శెట్టి సంఘం పెద్దల సలహాలు.సూచనలుతో పాటు కార్యవర్గ సభ్యుల ప్రోత్సాహంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు

# పంచాయతీ నిధులతో బెలుగుప్పలో స్ట్రీట్ లైట్లు

ప్రతి కరెంటు ఫోల్‌కు ఎల్‌ఈడి బల్బులను వేస్తాం



**బెలుగుప్ప అక్టోబర్ 27 మనంన్యూస్ :** పంచాయతీ నిధులతో బేలుగుప్ప మండల కేంద్రంలోనూ, బేలు గుప్ప తాండలోను ప్రతి కరెంటు పోల్ కు ఎల్‌ఈడి బల్బులు ఏర్పాటు చేస్తామని, బెలుగుప్ప సర్పంచ్ సాలీ బాయి, అదే విధంగా ఆమె కుమారుడు ఆనంద్ నాయక్ లు పేర్కొన్నారు. బెలుగుప్పకు 280 ఎల్‌ఈడి బల్బులు వచ్చాయని వారు తెలిపారు. ఆదివారం బెలుగుప్ప తండాలో ఎక్కడ వీధిలైట్లు పడుకుంటే ఆ పోల్ కు ఎల్‌ఈడి బల్బులను ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా బెలుగుప్ప మండల కేంద్రంలో కూడా ప్రతి కాలనీ లోనూ ఎల్ ఈ డి బల్బ్ లను ఏర్పాటు చేస్తామని సర్పంచ్ సాలి బాయి, ఆమె కుమారుడు ఆనంద్ నాయక్ లు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామంలో ఎక్కడైనా వీధిలైట్లు , సిమెంట్ రోడ్లు , లేకుంటే వాటిని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి తాగునీటి కొళాయిని ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు. రాబోయే రోజుల్లో వీరిద్దరి సహకారంతో బెలుగుప్ప ను సుందరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామన్నారు.గతం లో బెలుగుప్ప మండల కేంద్రం నందు గత కొన్ని సంవత్సరాలుగా స్మశాన వాటి లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ,ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న మల్లికార్జున, తిప్పయ్య గార్లు ఎలక్షన్ ముగిసిన వెంటనే స్మశానానికి,దారి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏ గ్రామంలోనూ లేని విధంగా అత్యంత సుందరంగా రోడ్డు నిర్మాణాన్ని వేయించారన్నారు. అంతేకాకుండా ఆ రోడ్డు కు అనుకొని నాలుగు కోళాయిలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో వీరిద్దరితో కలిసి కలిసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

# 29న అమరాపురం డాక్టర్ గుండెగౌడ హాస్పిటల్‌లో ఉచిత గుండె వైద్య శిబిరం

– ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు – నిర్వాహకులు డాక్టర్ గుండెగౌడ్




**అమరాపురం, అక్టోబర్ 27,మనంన్యూస్:** ఇదే నెల 29న మంగళవారం మండల కేంద్రమైన అమరాపురంలో డాక్టర్ గుండెగౌడ ఆస్పిటల్ నందు ఉచిత గుండె వైద్య శిబిరంను నిర్వహిం చునున్నట్లు నిర్వాహకులు డాక్టర్ గుండెగౌడ్ తెలిపారు.ఆదివారం తన హాస్పిటల్ నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఎన్. మురళికృష్ణ ఎంబిబిఎస్, పిజిడిసీసీ, సెంట్ జాన్స్ మెడికల్ కళాశాల.డాక్టర్ వీరన్న, ఎంబిబిఎస్, డాక్టర్ అర్షద్ బిఎఎంఎస్, డాక్టర్ మధు బిఎఎంఎస్ పునీత్ కుమార్ ఒపీతోమెట్రిస్ట్ వీరి సహకారంతో నిర్వహించే ఉచిత గుండె వైద్య శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేఎంఎస్‌రాజు,టిడిపిఇంచార్జీ తిప్పేస్వామిలు హాజరైవుతారన్నారు. 29న మంగళవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించే ఉచిత గుండె వైద్య శిబిరంలో ఇసీజి, 2డి ఎకో,జి ఆర్ బి ఎస్, బీపీ, కార్డియాక్ కన్స ల్ట్ లేషన్ ఉచితంగా పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు.కావున షుగర్, బీపీ, అధిక కోలేస్ట్రా, గుండె నొప్పి, ఛాతినొప్పి, గుండె దడ,ఆయాసం, కళ్ళు తిరుగుట, మధు మె హం, రక్తపోటు, ఛాతి లోబరువుగా ఉం డడం, కాళ్ళు వాపు రావడం, చమటపట్టడం, గుండె లో మంట కలగడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, ఇటు వంటిలక్షణాలతో బాధ లు పడుతున్న వారికి



వైద్య సదుపాయాలు అందించడం జరుగుతుందని డాక్టర్ వివరించారు. కావున ఈ ప్రాంత ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాల్సిందిగా డాక్టర్ గుండేగౌడ్ కోరారు.

# ఇంటివద్దనే తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు

**హిందూపురం టౌన్ అక్టోబర్ 27 మనంన్యూస్ :** టిడిపి సభ్యత్వం తీసు కుందాం తెలుగు దేశం పార్టీ భవిష్యత్తుకు బాటలు వేసుకుందామని టౌన్ అద్యక్షుడు రమేష్ కుమార్ అన్నారు. తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్ ఆధ్వర్యంలో టీడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా ప్రారంభం జరిగింది. ఇందులో భాగంగా 3 వ వార్డు ఇన్ ఛార్జ్ రుబినా బేగం, అబూబకర్ దగ్గరుండి ఈ కార్యక్రమం కొనసాగించారు.తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని హిం దూపురం పట్టణంలో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తకు సభ్యత్వ నమోదు అనేది చాలా కీలకమైన అంశం కాబట్టి ఏదైనా అనుకోని సంఘటన జరిగితే సభ్యత్వం కార్డు ఉంటే తక్షణ సాయం కింద పేదవారికి లబ్ది చేకూరుతుందని అన్నారు.సభ్యత్వ నమోదు గురించి



ప్రజలలో చైతన్యం కలిగించి ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలాగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, శ్రీదర్. టిడిపి కౌన్సిలర్లు, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు కమిటీ సభ్యులు, క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి



**పెనుకొండ అక్టోబర్ 27 మనం న్యూస్ :** స్థానిక పట్టణ పరిధిలోని మంత్రి క్యాంపు కార్యాలయం నందు అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖామంత్రి సవితమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గం పరిధిలోని నిజప్పగారి మైలారప్పకు రు 15,000, ఈశ్వరమ్మకు రు 25,000,దీపిక కు రు 20,000,పెద్దన్న కు రు 87,709, మహబూబ్ బాషాకు రు16,670, నాగభూషణకు రు 1,53,290 , కళావతికి రు 20,000, సుకన్యకు రు 1,67,727 చెక్కులను 8 మందికి 505396 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కూటమిప్రభుత్వ ధ్యేయమని నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది పథకం నియోజకవర్గ ప్రజలు అత్యవసర వేళల్లో ఎవరైనా ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటే సంబందీత బిల్లులను పెనుకొండ లోని క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్‌కి దరఖాస్తు చేసుకోవాలని వారికి వీలయినంత సహాయాన్ని ప్రభుత్వం నుండి అందిస్తామని మంత్రి సవితమ్మ తెలియజేశారు. ఈకార్యక్రమంలోపట్టణ కన్వీనర్ శ్రీరాములు, మండల కన్వీనర్ సిద్దయ్య, రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ కేశవయ్య, మాజీ సింగల్‌విండోఅధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి, నాయకులు త్రివేంద్ర నాయుడు, మాధవ నాయుడు, బాబుల్ రెడ్డి, వెంకటగిరిపాలెం శ్రీనివాసులు,పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదుపై అవగాహన

**పెనుకొండ అక్టోబర్ 27 మనంన్యూస్ :** స్థానిక పట్టణంలోని హిందూపురం పార్లమెంటు సభ్యుల కార్యాలయం నందు ఆదివారం హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నూతన సభ్యత్వ విధానం లో రూ 100లు చెల్లించి, సభ్యత్వం చేసుకున్న వారికి ప్రమాద భీమా రూ 5 లక్షల రూపాయలు వర్తిస్తుందన్నారు. గతంలో ఉన్న బీమా పరిహారాన్ని రూ 2 లక్షలనుంచిరూ5లక్షలవరకుపెంచడం జరిగిందని, హిందూపురం పార్లమెంటు నియోజకవర్గంలోని టీడీపీ కార్యకర్తలకు, అభిమానులకు, సానుభూతి పరులకు పార్టీ సభత్వ నమోదు పై అవగాహన కల్పించి గతంలో జరిగిన నమోదు కంటే అత్యధికంగా పార్టీ సభ్యత్వ నమోదు చేయించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జివిపి నాయుడు, రొద్దం నరసింహులు, అశ్వర్థనారాయణ, కన్నా స్వామి, హుజూర్, రవి శంకర్, పూలగుర్ల శ్రీనివాసులు, బోయ అనిల్ కుమార్, రియాజ్, వాజిద్, అర్సద్ అలీ, అభిద్,గుట్టూరు నాగరాజు, సయ్యద్, హరికుమార్, చంద్రమౌళి (నాని), బాలు నాయక్,శివ,మురళి, చిక్కల రెడ్డి,మున్నా, షీఫారం సీనా, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు రాజీలేని పోరాటం

### యుటియఫ్ మండల స్వర్ణోత్సవ మహాసభలో సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్




**పెనుకొండ అక్టోబర్ 27 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెనుకొండ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణోత్సవ మండల స్థాయి మహాసభలు జిల్లా కార్యదర్శి జీసీ నరేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రభుత్వ ఆధీనంలో విద్యాసంస్థలు ఉంటేనే సమాజంలో నైతిక విలువలు ప్రజాతంత్ర హక్కులను నిలబెట్టుకోగలమని సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ పేర్కొన్నారు. యుటిఎఫ్ మండల మహాసభలో ఆదివారం పెనుకొండ పట్టణం ఎమ్మెస్సార్ రెసిడెన్సి నందు నిర్వహించారు. ఈ సందర్బంగా సుధాకర్ మాట్లాడుతూ ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ఉపాధ్యాయుల సంక్షేమానికి రాజీలేని పోరాటం చేస్తుందని పాలకవర్గాల విధానాల కారణంగా ప్రభుత్వపాఠశాలలవ్యవస్థ బలహీన పడిందన్నారు. ఈ వ్యవస్థను బతికించుకోవడానికి ఉపాధ్యాయులతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తల తోడ్పాటు ఎంతో అవసరం. అదేవిధంగా 117 జీవోనువెంటనే రద్దుచేయాలని, మెరుగైన పిఆర్సి, ఐఆర్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పెనుకొండ యుటిఎఫ్ మండల కమిటీని జిల్లా కార్యదర్శి జీసి నరేష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుక చేశారు. మండల గౌరవాధ్యక్షులుగా పి కృష్ణ నాయక్, అధ్యక్షులుగా యు ఉపేంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శిగా జి రమేష్,ఉపాధ్యక్షులుగా పెద్దిరాజు, ఎం నాగ మణి, కోశాధి కారీగా ఆది జైనేష్, జి కౌన్సిలర్లుగా ఎ నరసింహుడు, జీసీ రాజా శేఖర్, వి రామాంజి నేయులు, శ్రీనివాసులు నరేష్ బాబు, గాయత్రి, సంధ్యా రాణీ, ప్రమీలమ్మ,హరిత, కళావతి, మరియు జిల్లా మహా సభ ప్రతినిధులుగా, రాజా గోపాల్, ఎం రాధా మణి, జి ఓబిలేసు, భువనేశ్వరి, ఏ తిప్పేస్వామి, జావీద్ ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎన్ జి రవీంద్ర నాథ్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

# నేడు రొళ్లలో ప్రజాదర్బార్

### - ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజు



**రొళ్ళ, అక్టోబర్ 27,మనంన్యూస్:** నేడు సోమవారం రొళ్ళ మండల కేంద్రంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజు హాజరు కానున్నారు. రొళ్ళ మండల పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం రొళ్ళ తహసీల్దారు కార్యాలయంలో నేడు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు మండల ప్రజలనుంచి వచ్చిన పిర్యాదులను శాసనసభ్యులు స్వీకదారిస్తారు. ఈ కార్యక్రమంలో మబ్బాలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొంటారు. కావునరొళ్ళమండలపరిధిలోని ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలోవ్రాసుకుని అందులో అర్జీ దారుని ఆధార్ నెంబరు, ఫోన్ నెంబర్లను కచ్చితంగావ్రాసుకునివచ్చితమవినతులనుఇవ్వాల్సిందిగా తహసీల్దార్ కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ అంబికా

**రాప్తాడు అక్టోబర్ 27 మనంన్యూస్ :** రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని తగరకుంట గ్రామానికి చెందిన బొమ్మయ్య కుమార్తె రమ్యశ్రీ, సూర్య తేజ ల వివాహం ఆదివారం ఉదయం వారి స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఎంపీ తో పాటు స్థానిక తెలుగుదేశం నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# హిందువులంతా సంఘటీతంగా అన్ని హిందు కార్యక్రమాల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్




**పామిడి అక్టోబర్ 27 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలో హిందువులంతా సంఘటీతంగా అన్ని హిందుకార్యక్రమాల్లో పాల్గొనాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భాగ్యనగర్ క్షేత్ర ధర్మ జాగరణ ప్రముఖ్ అమర లింగన్న పిలుపునిచ్చారు. పామిడి పట్టణం జూనియర్ కళాశాల ఆవరణంలో ఖండ ఆర్ ఎస్ఎస్ స్వయం సేవకుల పథసంచలాన్ (రూట్ మార్చ్) సందర్బంగా అయన ప్రసంగిస్తూ ప్రతిరోజు ఒక గంట సమయం కేటాయించి దేశ భవిష్యత్‌కు ముందుండాలని కోరారు. అలయాలను దర్శించి కలిసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు. ఖండ సంఘ చాలక్ విశ్వనాధ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అనంతరం పట్టణంలో రూట్ మార్చ్ జరిపారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి 99 సంవత్సరాలు పూర్తి చేసి వందోసంవత్సరం అడుగు పెట్టిన సందర్బంగా ఈ కార్యక్రమం చేశారు. అతి పెద్ద రూట్ మార్చ్ గ్రామంచరిత్రలో తొలిసారి జరిగింది.



# ఘనంగా హరేసముద్రంలో వాల్మీకి జయంతి వేడుకలు

### - సర్పంచ్ కరియన్నకు ఘన సత్కారం



**మడకశిర, అక్టోబర్ 27,మనంన్యూస్:** మసకశిర మండలం, పంచాయతీ కేంద్రమైన హరేసముద్రంలో ఆదివారం వాల్మీకి సంఘం అద్వర్యంలో ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు హరతులతో ఊరేగి భక్తి శ్రద్దలతో వాల్మీకి విగ్రహంనకు ప్రత్యేక పూజలు నిరకహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ కరియన్న మహర్షి విగ్రహంనకు పూలమాలవేసి పూజలు చేసారు. అనంతరంవాల్మీకిసోదరులుసర్పంచ్ కు శాలువాకప్పి, పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ప్రసాద వినియోగం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు, వాల్మీకి సోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన రాష్ట వైసిపి కుంచిటివక్కలిగా అధ్యక్షులు రంగేగౌడ్ మాజీ చైర్మన్ నళినిలు



**మడకశిర, అక్టోబర్ 27,మనంన్యూస్:** హిందూపురం పట్టణంలోని డీసీ ఆంజనేయులు పంక్షన్ హాల్ లో జరిగిన మడకశిర మాజీ ఎంపిపి శాలిని సుధాకర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలకు వైసిపి రాష్ట్ర కుంచిటి వక్కలిగా విభాగపు అధ్యక్షుడు రంగేగౌడ్, రాష్ట్ర కుంచిటివక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నళినిలు హాజరై నూతన వధువరులను దీవించారు. ఇరు కుటుంబ సభ్యులకు వారు శుభాకాంక్షలు తెలియజేసారు. అదేవిదంగా కల్లుమర్రి గ్రామానికి చెందిన వైసిపి బిసి సెల్ అధ్యక్షుడు శ్రీరాములు కుమార్తె వివాహంకు హాజరై నూతన వధువరులను ఆశీర్వధించి శుభాకాంక్షలు తెలియజేసారు. తమ ఆహ్వానం మన్నించి వివాహ వేడుకలకు హాజరైన రంగేగౌడ్ దంపతులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డ్ ఇంచార్జ్ హైదర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్




**కదిరి అక్టోబర్ 27 మనంన్యూస్:** కదిరి మున్సిపాలిటీ 15వ వార్డులో వార్డు ఇన్చార్జి హైదర్ వలి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ కార్యకర్తలకు ప్రమాద బీమా రెండు లక్షలు ఉన్నదాన్ని ఐదు లక్షల రూపాయలు పెంచడం జరిగింది అలాగే సభ్యత్వం చేసుకున్న వారి కుటుంబ సభ్యులకు విద్య వైద్య ఉపాధి కోసం పార్టీ తరపున సహాయం ఉపయోగపడుతుందని, పార్టీ సభ్యత్వం చేసుకొని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడి అని చెప్పుకోవడంలో గర్వంగా ఉంటుందని సభ్యత్వం చేసుకోవడం ద్వారా అనేక ఉపయోగాలు కలుగుతాయని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో 15వ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన టిడిపి నాయకుని భౌతిక దేహానికి నివాళులు

### రాష్ట్ర మంత్రి సవితమ్మ



**పరిగి అక్టోబర్ 27 మనంన్యూస్ :** పరిగి మండలం కాలువపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వాల్మీకి బొజ్జప్ప నిన్నటి రాత్రి రోడ్డు ప్రమాదంలోజరుగగాచికిత్సపొందుతూమృతిచెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ కాలువపల్లి గ్రామానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ధైర్యంగా ఉండండి అండగా ఉంటామని అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం మంత్రి సవితమ్మఅందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్పస్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడి

**కదిరి అక్టోబర్ 27 మనంన్యూస్:** తలుపుల మండల పరిధిలోని భూపతి వాండ్లపల్లి అటవీ ప్రాంతం నందు పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్లపై మెరుపు దాడి చేసి 162,100 లు నగదును స్వాధీనం చేసుకున్న ఎస్ఐ నరసింహుడు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో మారువేషంలో వెళ్లి పేకాట రాయలపై దాడి చేసి వారిని అదుపులో తీసుకున్నారు. వారి మీద కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రామదేవతల వల్లే గ్రామాలు సుభిక్షం... సురక్షితం...



**గోరంట్ల, అక్టోబర్ 27 మనంన్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామదేవతలతోనే గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని అలాంటి దేవతలకు నిత్యం పూజలు చేస్తున్న పూజారులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెలుగు పూజారుల సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు లక్ష్మీ వరప్రసాద్ మరియు జిల్లా అధ్యక్షులు శివరామ్ కోరారు. గోరంట్ల మండలం వెంకటరమణ పల్లి గ్రామంలో పలువురు గ్రామదేవతలు పూజారులు, పలు గ్రామాల ప్రజలు, మహిళలు,భక్తులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సనాతన ధర్మంవిశిష్టత గురించి వివరించారు. పురాతన కాలం నుండి గ్రామాలలో వెలిసిన గ్రామదేవతల వల్ల సుభిక్షంగా సురక్షితంగా ఉంటూ వస్తున్నాయని, అనేక సందర్భాలలో నిర్ణీత సమయాలలో వర్షాలు రాకుండా కరువు కాటక పరిస్థితులలో గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి, జ్యోతుల మహోత్సకార్యక్రమాలు, పొట్టేళ్ల బలులు,గ్రామదేవతల ఊరేగింపులు నిర్వ హిస్తున్న కార్యక్రమాలు ఈనాటికి నిర్వహిస్తూనే ఉన్నారని, వాటి అనుగుణంగానే వర్షాలు లో వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు ప్రజలు సుభిక్షంగా ఉండే వారిని, వాటన్నిటిని ఈనాటి తరం వారు అవలంబించకపోవడం వల్లనే కొన్ని సందర్భాలలో ఇబ్బందులు పాలవుతున్నారని, కానీ ఈనాడు ఎంత టెక్నాలజీ పెరిగినా కూడా కొన్ని కొన్ని వాటి కార్యక్రమాలు నిర్వహిస్తూనే వస్తూ ఉన్నారు. ఇకముందు తరాల వారు కూడా వీటన్నిటిని ఆచరించే విధంగా మీడియా మిత్రులు కూడా వీటి ప్రాసస్త్యాన్ని వివరించాలని,గతంలో కూడా ఎందరో మేటి కళాకారులు, నటులు ఎన్నో వైవిద్య మైన చిత్రాలలో గ్రామదేవతల మహిమలను తెలియజేస్తూ నటించి ప్రజలను మెప్పిస్తూ అలనాటి కార్యక్రమాలకు ఊపిరి పోసారని, అదేవిధంగా వాటి కోవాలోనే ఈనాటి తరం కళాకారులైన దర్శకులు సంగీత దర్శకులు నటులు కూడా ఊపిరి పోస్తున్నారని తెలిపారు. అలాంటి గ్రామదేవతలకు పూజారులకు ప్రస్తుత తరుణంలో ఆర్థిక పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుకున్నారని తెలిపారు. ప్రస్తుతం కొందరి వల్ల సనాతన ధర్మం వాటి యొక్క విలువలుదిగజారుతున్నాయని, సనాతన ధర్మం ఎక్కడుందని వారు ప్రశ్నించారు. అలాంటి గ్రామ దేవతలకు పూజలు నిర్వహిస్తున్న పూజారులకుబ్రాహ్మణ పూజారులతో సమానంగా ఇతర దేవతలను ఇష్టపూర్వకంగా పూజిస్తున్న ఆలయాల అభివృద్ధికి పాటుపడుతున్న ఇతర కులాలపూజారులకు కూడా గౌరవ వేతనాలు తప్పనిసరిగా ఇవ్వాలని గత ప్రభుత్వంలో కూడా ఇస్తానని మాట ఇచ్చి ఇవ్వకపోవడంతోనే ఓటమిపాలయ్యారన్నారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూజారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా 45 మండలాలలోని పూజారులు కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలను తెలియజేశారు, అలాగే 600 మందికి గ్రామదేవతల పూజారుల గుర్తింపు కార్డులను( ఐడెంటి కార్డులను) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు వందల మంది భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

- దేవుడి నమ్మినవారు ఎన్నడూ చెడిపోరు అనే...అనే నానుడి నిజం
- ఇప్పటికీ ఎప్పటికీ సనాతన ధర్మాన్ని ఆచరిస్తే...మన మనుగడ...లేదా...ఆదో గతిపాలే
- గ్రామ దేవతల పూజారులకు ప్రభుత్వం వేతనాలు ఇవ్వాలి
- దూప దీప నైవేద్యాలకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి
- గౌరవ సలహాదారులు లక్ష్మీ వరప్రసాద్, జిల్లా అధ్యక్షులు శివరామ్



## మానవత్వం చాటిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి అక్టోబర్ 27 మనంన్యూస్:** కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మానవత్వం చాటుకున్నారు. కదిరి హిందూ పురం ప్రధాన రహదారిపై ముత్యాల చెరువు దగ్గరబట్టల వ్యాపారి టు వీలర్ రోడ్డు ప్రమాదం జరిగి తీవ్రంగా గాయపడి ఉండడం తో అటుగా వస్తున్న కందికుంట వెంకటప్రసాద్ వెంటనే స్పందించి క్షతగాత్రుని ఆటోలో ఎక్కించి కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిం చాలని ఫోన్లో డాక్టర్ని ఆదేశించారు. అనంతరం అక్కడ ఉన్న ప్రజలు కదిరి నుంచి బెంగళూరుకు వెళ్లాలంటే నరకప్రాయంగా రోడ్డు తయారైందని త్వరగా రోడ్డు మరమ్మత్తులు అయ్యేలాచూడాలనికందికుంటకు విన్నవించారు



## హేతుబద్ధీకరణలో ఏఈవోలను మినహాయించాలి

### - జిల్లా అధ్యక్షులు ఆనంద్ నాయక్

**పుట్టపర్తి అక్టోబర్ 27 మనంన్యూస్ :** వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ)లను హేతుబద్ధీకరణ పేరుతో స్థాయిని తగ్గించాలని వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వ్యవసాయసాయ విస్తరణ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.ఆనంద్ నాయక్ పేర్కొన్నారు. హేతుబద్ధీకరణ పేరుతొ రికార్డు అసిస్టెంట్ స్థాయిగల గ్రామ స్థాయి వ్యవసాయ సహాయకులకు సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్ స్థాయిలో పని చేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికాలకు సమాన పని చేసేలా వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు ప్రయత్నం చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాలో మిగులు ఎం పిఈఓలు ఉండగా వారిని పరిగణలోకి తీసుకోకుండా సుమారు 12 నుండి 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఏఈ ఓలను మాత్రమే తీసుకోవడం అన్యాయమన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలో పనిచేసే గ్రామ స్థాయి సహాయకులను రైతు సేవా కేంద్రాలలో నిమించాలని శ్రీ సత్య సాయి జిల్లా ఏఈఓలసంఘంఅధ్యక్షులుఎం. ఆనంద నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

## భూమి పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




**బొమ్మనహాల్ అక్టోబర్ 27 మనంన్యూస్ :** మండల కేంద్రంలో నేడు ( సోమవారం) సీసీ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించుచున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ హాజరవుతున్నారు. కావున ఈ కార్యక్రమానికి తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు, పార్టీ యూత్ నాయకులు, ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

## మరోసారి విజయ దుందుభి మోగించిన రెయిన్బో ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు

**కదిరి అక్టోబర్27 మనంన్యూస్:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులో లో ఓబుల దేవర చెరువు రెయిన్బోస్కూల్విద్యార్థులుప్రతిభచాటారు. ఆదివారం సాధన ఇంగ్లీష్ మీడియం స్కూల్ (కదిరి)లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్లో వరుసగా రెండవ సంవత్సరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు ఇంతటి విజయానికి కారకులై రాష్ట్రస్థాయికి ఎంపికైన మా విద్యార్థులు జి.లయశ్రీ(10 వ తరగతి), జి.యశ్వంత్ కుమార్ నాయుడు (9వ తరగతి), జి.హర్షవర్ధన్ రెడ్డి(8వ తరగతి)ను ఉపాధ్యాయ సిబ్బందిని పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపల్ జయసింహ రెడ్డి మరియు జనవిజ్ఞాన వేదిక వారు విద్యార్థులకుబహుమతులు,సర్టిఫికెట్ అందించి ప్రత్యేకంగా అభినందించారు



## గుర్రం నారాయణ మృతికి సంతాపం తెలిపిన పలువురు నాయకులు



**పామిడి అక్టోబర్ 27 మనంన్యూస్ :** స్థానిక పంచాయితీ పరిధిలో ఎన్నో ఏళ్లుగా టీడీపీ పార్టీకి ఎనలేని సేవలను అందించిన ఒక్కపట్ల సీనియర్ నాయకుడు గుర్రం నారాయణ సేవలు అమోఘమని కొనియాడారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పామిడి మాజీ ఎంపీపీ గుర్రం నారాయణ స్వామి ఈరోజు గుండె పోటుతో మరణించడం జరిగింది.. పామిడి రాజకీయాలలో మంచి మనిషిగా గుర్తింపు తెచ్చుకున్న నారాయణ స్వామి తెలుగుదేశం పార్టీ కి ఎంతో కృషి చేశారు ఆయన పాళ్యం సర్పంచ్ గా కూడా పార్టీ కి సేవ చేశారు ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీ ఒక మంచి నాయకున్ని కోల్పోయింది అని నారాయణ స్వామి నీ అని పలువురు నాయకులు ఎంఎల్ఏ జయరామ్ .అలాగే ఇంఛార్జి ఈశ్వర్.టీడీపీ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి.వైఎస్ఆర్సీపీ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెమ్మక చెన్నకేశవ రెడ్డి.మాజీ ఎంఎల్ఏ జితేంద్ర గౌడ్.కార్యకర్తలు అభిమానులు అంటున్నారు.

## కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం

**బెలుగుప్ప అక్టోబర్ 27 మనంన్యూస్ :** గంగవరం గ్రామంలో అక్రమంగా కర్ణాటక ప్యాకెట్లు అమ్ముతున్న ట్లు ఏఎస్ఐ రామదాసు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు గంగవరం గ్రామంలో హరిజన అంకె నారాయణ అనే వ్యక్తి కర్ణాటక ప్యాకెట్లు అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో ఆ గ్రామానికి వెళ్లి తనిఖీ చేయడం జరిగిందన్నారు. అతని నుండి 24 ప్యాకెట్లు కర్ణాటక మధ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి నట్లు ఆయన తెలిపారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎంపీ అంబికా



**అనంతపురం అక్టోబర్ 27 మనంన్యూస్ :** టిడిపి సీనియర్ నాయకులు బుగ్గయ్య చౌదరి కుమారుని వివాహ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై నూతన దంపతుల్ని ఆశీర్వదించాడు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## పరిగి చెరువును పరిశీలన

చెరువుకు జరుగుతున్న మరమ్మత్తులు చేయడం వల్ల 0.6 టిఎంసి వర్షం నీరు చెరువు నీటితో కళకళలాడుతోందని ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని,అదేవిధంగా నియోజకవర్గంలో సోమందేపల్లి మండలం ఈదులబల్లాపురం చెరువు ,నడింపల్లి చెరువు ,రొద్దం మండలం కొగిర చెరువు,తురకులాపట్నం చెరువు గోరంట్ల మండలం మల్లాపల్లి చెరువు మరమ్మత్తు పనులు కూడా పూర్తి కావడంతో అన్ని చెరువు లు పూర్తిగా నిండి జలకళతో కళకళ లాడుతున్నాయని ప్రజలు ఆనందం తో హర్షం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర మంత్రి సవితమ్మ తెలిపారు..ఈకార్యక్రమంలో అధికారులు,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గోరంట్ల పట్టణ వీధుల్లో ఆర్ఎస్ఎస్ రూట్ మార్చ్...ర్యాలీ

– స్వయం సేవకులుగా...దేశ భద్రతలో సైనికులవుదాం – ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్ఎస్ఎస్ రాష్ట్ర సేవా ప్రముఖు కేశవ్ జి





**గోరంట్ల అక్టోబర్ 27 మనంన్యూస్ :** హిందువులంతా స్వయం సేవకులుగా మారి దేశ రక్షణలో సైనికుల ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసం ప్రతి ఒక్కరూ సమాయత్తం కావాలని ఆర్ఎస్ఎస్ రాష్ట్ర సేవా ప్రముఖ కేశవ్ జి పిలుపునిచ్చారు. గోరంట్ల పట్టణంలోని సక్సెస్ స్కూల్ ఆవరణలో ఆదివారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. తొలుత పట్టణంలోని సక్సెస్ పాఠశాల వద్ద నుండి గోరంట్ల పట్టణ వీధుల్లో రూట్ మార్చ్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు ఆర్ఎస్ఎస్ సీనియర్ కార్యకర్త ఏఎన్ కే డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కెంపుల లక్ష్మి నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర నాయకులు కేశవ్ జి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవకుల పాత్ర చాలా కీలకమైనదని దేశంలో అనేక రంగాల అభివృద్ధి కోసం ఆర్ఎస్ఎస్ కీలకపాత్ర పోషించిందని రాజకీయ రంగంలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఏర్పడిందన్నారు. ఆర్ఎస్ఎస్‌లో భాగంగా అన్ని రంగాల అభివృద్ధి కోసం దేశంలో 1 లక్ష 50 వేల సేవా సంఘాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ప్రధానంగా హిందూ జనాభాను దెబ్బతీసే విధంగా ఒక వ్యవస్థ చెప్పు కింద నీరులా మతమార్పిడులకు పాల్పడుతోందని మరో వ్యవస్థ లవ్ జిహాద్ పేరుతో హిందూ అమ్మాయిలకు ఎరవేస్తూ కుట్ర పందుతున్నారని వీటిని అడ్డుకోవడంలో ఆర్ఎస్ఎస్ చురుగ్గా వ్యవహరించకపోతే భారతదేశంలో హిందూ మనుగడ దెబ్బ తినే పరిస్థితి వస్తుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కెంపుల్ లక్ష్మీనారాయణ, వీహెచ్పీ మాజీ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, జిల్లా నాయకులు బైసాని శ్రీనివాస్ గుప్తా, పివి చలపతి, చంద్రశేఖర్ రెడ్డి, బొట్టు శ్రీనివాసులు,మెడికల్ స్టోర్ శ్రీనివాసులు,రెడ్డప్ప, వెంకటరెడ్డి,విద్యా మందిర్ నరసింహులు, హరినాథ్ రెడ్డి, రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# గంధం చెట్ల దొంగల ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు




**రాయదుర్గం అక్టోబర్ 27 మనంన్యూస్ :** పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో ఉన్న గంధం చెట్టు ను సగం కోసి, మరొక గంధం చెట్టును కోసి దాని దుంగను దొంగలించిన ముగ్గురు దొంగలను అరెస్టు చేసి 20కిలోల గంధం దుంగలను స్వాదీనం చేసుకున్న రాయదుర్గం పోలీసులు. ఈనెల 21, 22 ఏది నాడు అర్ధరాత్రి సమయంలో కోర్టు ఆవరణంలో గత 20 సంవత్సరాలుగా పెంచుకున్న రెండు గంధం చెట్లను దొంగలించి ఎత్తుకెళ్లిన నేపథ్యంలో కోర్టు నందు ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎమ్. రాముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముందుగా గుర్తు తెలియని వ్యక్తులుగా కేసు నమోదు చేసినట్టు రాయదుర్గం అర్బన్ సిఐ జయ నాయక్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు, కళ్యాణదుర్గం డిఎస్పి పి. రవిబాబు పర్యవేక్షణలో, అర్బన్ సిఐ జయ నాయక్, అర్బన్ ఎస్సై బాల రాజు, వారి సిబ్బందితో కలిసి కేసు విచారణలో భాగంగా ముద్దాయిలను అరెస్టు చేసేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో రాయదుర్గం పట్టణం బిటిపి రోడ్డు బిటిపి లే అవుట్ వద్ద మెయిన్ రోడ్ లో నాయకుల చంద్రశేఖర్ అతని టీ స్టాల్ ఎదుట మోటార్ సైకిల్ నందు వెళ్తుండగా ముద్దాయిలను గుర్తించి అరెస్టు చేశారు. ముద్దాయిల వద్ద నుండి ఒకరంపం, మోటార్ సైకిల్, సుమారు 20 కిలోల గంధం దుంగ మొక్క లను సీజ్ చేసారు. గతంలో ఈ ముద్దాయిలు నేరవృత్తిలో భాగంగా చుట్టల గ్రామాలైన రాయంపల్లి,కలుగోడ,బిజికేర్, జాలి మద్ది, వన్నూరు మొదలగు ప్రాంతాలలో గంధం దుంగలను కోసి దొంగలించి అమ్ముకుని సొమ్ము చేసుకున్నట్లు విచారణలో వెల్లడైనట్లు అర్బన్ సీఐ జయ నాయక్ తెలిపారు. అరెస్ట్ అయిన వారి వివరాలుఇలా రాయదుర్గం పట్టణం ములకలమూరు రోడ్డు లో నివసిస్తున్న బెస్త రాజు ( వయసు 43) తండ్రి పేరు లేట్ బెస్త తిప్పేస్వామి, బెస్త సిద్దప్ప ( వయసు 53)తండ్రి పేరు లేట్ బెస్త భీమప్ప, కోట ఏరియా నివాసి వడ్డే సుంకన్న వయసు 51 సంవత్సరం తండ్రి పేరు వి రామాంజ నేయులు సున్నపు బట్టి దగ్గర మొలకలమూరు రోడ్డు రాయదుర్గం. ఈ కేసునుఆనతికాలంలోచేదించినఅర్బన్ సీఐ జయ నాయక్‌ను,అర్బన్ఎస్ఐబాలరాజు, వారిసిబ్బందిని జిల్లాఎస్పీ, డీఎస్పీ రవిబాబు అభినందించారు.

# టపాసులు అక్రమంగా నిల్వ ఉంచితే చర్యలు

ప్రత్యేక షెడ్లులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి. నియమ నిబంధనలు పక్కాగా పాటించాలి. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలి. ఆ పరిసరాల్లో ఏమి చేయాలో ఏమి చేయకూడదో తగు సూచనలు చేస్తూ బోర్డులను ప్రదర్శనలో ఉంచాలి. 18 సంవత్సరాలలోపు పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదు. దీపావళి పర్వదినం జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలి.టపాసులుకాల్చేసమయంలోజాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా పిల్లలు పట్ల అప్రమత్తంగా ఉండాలి. పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలు టపాసులు కాల్చాలి. ఇళ్లలోపల కాకుండా బయట ఖాళీ ప్రదేశాల్లో బాణసంచా కాల్చాలి. తారాజువ్వలాంటి టపాసులను గడ్డి వాములు, గుడిసెలు, పెట్రోలు బంకులు వద్ద కాల్చరాదు. విద్యుత్ తీగలు, చెట్లు కింద కాలిస్తే ప్రమాదం జరిగే వీలుంది. బాణసంచా కాల్చేటప్పుడు సింథటిక్ దుస్తులు కాకుండా తేలికైన కాటన్ దుస్తులు ధరించాలి. సరదా కోసం చేతులతో పట్టుకుని టపాసులు కాల్చరాదు. బాణసంచాను దీపాలు, లాంతర్లు దగ్గర ఉంచరాదు. వంట గది కిటికీలు మూసేయాలి. అగ్గిపెట్టె, లైటర్ల దగ్గర టపాసులు ఉంచరాదు. పొడగాటి అగరబత్తులు, కొవ్వొత్తుల ద్వారానే కాల్చాలి. రెండు బకెట్ల నీటిని సిద్ధంగా ఉంచుకోవాలి. సగం కాలిన, ఆరిపోయిన టపాసులను తిరిగి కాల్చే ప్రయత్నం చేయరాదు. జిల్లాలో ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా... అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ – 100లేక 112 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం చేరవేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఈత కెళ్లి యువకుడు దుర్మరణం..



**రాయదుర్గం అక్టోబర్27 మనంన్యూస్ :** పట్టణశివారుప్రాంతంలోని బీటీపీ లేఅవుట్లో కళ్యాణ రామ్, (19) అనేయువకుడు పిల్లలతో కలిసి కాలనీ సమీపంలోని నీటి గుంతలో సరదాగా ఈతకెళ్లారు. మృతుడి కళ్యాణ్ రాముకు ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మృత్యువాత పడినట్లు మృతుడి తండ్రి హరి, తల్లి వరలక్ష్మిలు కన్నీటి పరంతం అయ్యారు.ఒక్కగానొక్క కుమారుడు కళ్యాణ్ రామ్ తల్లిదండ్రులకు కూలి పని చేస్తూ తల్లిదండ్రులను పోషించేవాడు. గత కరోనా సమయంలో మృతుడి అన్న శ్రీనివాసులు గుండెపోటుతో మృతి చెందాడు.మృతుడుకళ్యాణ్ రామ్ తొమ్మిదవ తరగతి చదువు అనంతరం తల్లిదండ్రులకు ఆసరాగా నిలిచాడు. పిల్లలతో కలిసి ఈతకెళ్లిన కుమారుడు ఎంతసేపటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆరా తీశారు. మృతుడి తో కలిసిన పిల్లలు ఎలాంటిసమాచారంఇవ్వకుండాసరదాగా తమ పనులు తాము చేసుకున్నారు. అయితే స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు తల్లిదండ్రులు బంధువులు నీటి కుంటలో తెలుసుకోవడంతో నీటి గుంతల వెళ్లి వెతుకు సాగారు. అయితే అప్పటికే అట్టడుగుల నీటిమట్టం లో ఉన్నట్లు గుర్తించిన బంధువులు. కళ్యాణ్ రామ్‌లో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. ప్రథమ చికిత్సఅనంతరం రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే కళ్యాణ్ రామ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.